## 5. ఆధిపత్యమును త్యజించుట :

*తండ్రీ ! నీవు నన్ను ఆశ్చర్యముగా సృజించినందుకై వందనములు. నీవే నన్ను సృజించావు. నీవు నన్ను ప్రేమించుచున్నావు. నీ స్వాస్థ్యముగా చేసుకొన్నావు. యేసుప్రభువును వెంబడించే ఆధిక్యతను నాకిచ్చినందుకై వందనములు.*

*ఆధిపత్య భావము నాలో కలిగినందుకు నన్ను క్షమించుము. అటువంటి కోరికలను నేను పూర్తిగా తిరస్కరించి విడిచిపెడుతున్నాను. ఇతరుల కన్న నేను ఎక్కువ అనే భావనను నేను విడిచిపెడుతున్నాను. ప్రతివానివలె నేను ఒక పాపినని గుర్తిస్తున్నాను. మరియు మీరు లేకుండా నేను ఏమి సాధించలేనని ఒప్పకొనుచున్నాను.*

*నా వెనుకటి చరిత్ర, ఆధిపత్యము యొక్క భావములన్నింటిని తిరస్కరించుచున్నాను. నీ దృష్టిలో అందరు సమానులే అని ఒప్పకొనుచున్నాను. నేను ఇతరులను ధిక్కరించుట మరియు తిరస్కరించడం గురించి పశ్చాత్తాపపడుచున్నాను. వీటన్నిటిని బట్టి క్షమాపణ కోరుతున్నాను.*
*వారి జాతిని బట్టి, లింగబేధమును బట్టి, వారి సంపదను బట్టి, వారి చదువును బట్టి వారిని తక్కువగా చూచే విధానమును తిరస్కరించుచున్నాను.*

*కేవలము దేవుని కృపను బట్టి మాత్రమే ఆయన సన్నిధిలో నిలబడగలనని తెలుసుకొని యున్నాను. మానవుల యొక్క తీర్పుల నుండి పూర్తిగా వేరై నన్ను రక్షించమని నీవైపు చూచుచున్నాను.*
*నీతిమంతులు ఉన్నతమైన వారని, ప్రజలను ఇస్లాం విజయవంతం చేస్తుందని, ముస్లింలు, ముస్లిమేతరులకంటే గొప్పవారని చెప్పే ఇస్లాం బోధను నేను ప్రత్యేకంగా విడిచిపెడుతున్నాను.*
*పురుషులు స్త్రీలకంటే ఎక్కువ వారు అనే వాదనను తిరస్కరిస్తున్నాను.*
*పరలోకపు తండ్రి ఆధిపత్యమును గూర్చిన తప్పడు ఆలోచనలన్నిటిని తొలగి నిన్ను సేవించుటకు తీర్మానించుకొనుచున్నాము.*
*నాతోటి అభివృద్ధిని చూచి సంతోషించే వ్యక్తిగా ఉంటాను ప్రభువా. ఇతరులపై ఉన్న ద్వేషమును, అసూయను విడిచిపెడుతున్నాను.*

*నీలో నేను ఏమై యున్నానో, ఉన్నది ఉన్నట్లుగా దయచేసి నాకు తెలియజేయుము ప్రభువా. నీవు నన్ను ఏ విధంగా చూస్తున్నావో ఆ సత్యమును నాకు బోధించుము. నన్ను ఏవిధముగా సృజించావో అలాగు ఉండుటకు, తృప్తి కలిగి యుండుటకు సహాయము చేయుము ప్రభువా.*